నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 10 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ డిఫెన్స్ కాలనీ ఫీడర్,11 కేవీ హీరాఖానా ఫీడర్,11 కేవీ అహ్మద్‌నగర్ ఓవర్‌హెడ్ ఫీడర్,11 కేవీ ఇలియాస్ రోడ్ ఫీడర్,11 కేవీ వీబీఆర్ఐ ఫీడర్ ప్రాంతాలలో బుధవారం కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

31 రోజుల పాటు యజ్ఞం

యజ్ఞాన్ని ప్రారంభిస్తున్న ఆశిష్‌పురి నాగా బాబా,సిరుగుమల్లె రాజువస్తాద్ తదితరులు

మెహిదీపట్నం, సెప్టెంబర్ 10: కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్‌లోని ఇందిరానగర్ ఫ్లోర్‌మిల్ వద్ద ఉన్న కోవెల రంగనాయకస్వామి ఆలయం ఆవరణలో లోక కళ్యాణార్థం ఆలయ కమిటీ,దేవాదాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో 31 రోజుల పాటు హోమం నిర్వహించనున్నారు. మంగళవారం హోమం కార్యక్రమాన్ని ఆలయ ఈవో శ్రీనివాస్ రాజుతో కలిసి సంఘ సేవకులు సిరుగుమల్లె రాజువస్తాద్ ప్రారంభించారు. దేవి శరన్నవరాత్రి ప్రారంభం రోజున శివలింగ ప్రతిష్టాపన జరుగుతుందని చెప్పారు.

స్వయం ఉపాధి కోర్సులు అందించాలి

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్,నాలెడ్జ్ (టాస్క్) కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

మెహిదీపట్నం: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్,నాలెడ్జ్ (టాస్క్) కేంద్రాన్ని మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ సందర్శించారు. ఈ సందర్భంగా యువత కోసం చేపడుతున్న శిక్షణా కార్యక్రమాలపై టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా,అధికారులు ముక్తదర్ అమీర్ ఖాన్,ప్రదీప్‌రెడ్డిలతో చర్చించారు.

ధైర్యశాలి చాకలి ఐలమ్మ

చిక్కడపల్లి,సెప్టెంబర్10 : తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన శైలితో ధీరత్వాన్ని చాటిన వీరనారి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. తెలంగాణ రజక(ధోబీ) అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం లోయర్‌ట్యాంక్ బండ్‌లో వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, అభివృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ వైర్మన్ ఊరపు నరసింహతదితరులు పాల్గొన్నారు.

లోయర్ ట్యాంక్‌బండ్‌లో ..

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కల్వగోపి, రమేశ్, శ్యామ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఏడు నెలలుగా జీతాలు లేక..

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 10: తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఏడు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ అన్నారు.ఈ మేరకు కింగ్‌కోఠి జిల్లా దవాఖానలో రాష్ట్ర వ్యాప్త ధర్నా పిలుపులో భాగంగా ఒక గంట పాటు మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీవీపీ పరిధిలోని ఏరియా దవాఖానలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్,సెక్యూరిటీ కార్మికులకు కొని దవాఖానలలో 4 నెలలుగా,మరికొన్ని దవాఖానలలో ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడం పట్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 1న జీతాలు చెల్లిస్తున్నామని చెప్పుకుంటున్న ప్పటికీ పేద కార్మికులకు మాత్ర ఏడు నెలలుగా జీతాలు అందక అనేక అవస్థలు మండిపడుతున్నామన్నారు.

కింగ్‌కోఠి జిల్లా దవాఖాన ఆవరణలో ధర్నా చేస్తున్న తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్

'జీవించడం ప్రతి ఒక్కరి హక్కు'

ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మ

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 10: ప్రతి ఒక్కరి జీవితంలో సమస్యలు ఉంటాయని వాటిని అధిగమించి జీవించడమే హక్కు అని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మ అన్నారు. కోఠిలోని టీఎంయూలో సామాజిక శాస్త్రం,భౌగోళికశాస్త్రం విభాగాలు, అడ్వాన్స్డ్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణపై నిర్వహించిన రెండు రోజుల సదస్సు మంగళవారం ముగిసింది. క్లినికల్ సైకాలజిస్టులు స్వాతి, షణ్ముఖి, వీరేందర్,సైకాలజిస్ట్ విశేష్, శిల్ప పన్నాల, గంగాధర్ బారెడ్డి,సామాజిక శాస్త్రం విభాగాధిపతి రవి,అధ్యాపకురాలు వినీతాపాండే,భౌగోళిక శాస్త్రం విభాగాధిపతి ఆనంద్,అడ్వాన్స్ సైకాలజికల్ సర్వీసెస్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు కృష్ణ భరత్,ఉపాధ్యక్షుడు మోహన్ దేశ్‌పాండే,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు రేణుక లింగాల,ఉపాధ్యక్షుడు శివరామ్ ప్రసాద్, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు వీరభద్రరావు,కార్యదర్శి విజయ అంబటి,జాతీయ కోశాధికారి తేజ పాల్గొన్నారు.

నవ్వుతూ ముందుకు సాగాలి

చిక్కడపల్లి,సెప్టెంబర్10: అర్థంతరంగా జీవితాన్ని ముగించుకోవద్దని నవ్వుతూ జీవితంలో ముందుకు సాగాలని తెలంగాణ ఆర్థోపెడిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయ్ భాస్కర్ పోటీ పరీక్షల అభ్యర్థులకు సూచించారు.

తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవ సందర్భంగా మంగళవారం అశోక్‌నగర్‌లోని సిటీ సెంట్రల్ గ్రంథాలయం హాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆత్మహత్య నివారణ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ రోజు యాంత్రిక మయమైన జీవన విధానంలో వ్యక్తి తనకు తానుగా సమస్యలను కొనితెచ్చుకుని ఎంతో ఒత్తిడికి లోనవుతున్నారని వివరించారు. ఒత్తిడిని అధిగమించడానికి జీవిన విధానాన్ని మర్చుకోవాల్సి అవసరం ఉందన్నారు.

పెత్తందారుల నిరంకుశత్వానికి వ్యతరేకంగా..

చిక్కడపల్లి,సెప్టెంబర్ 10 : నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా మట్టి మనుషులే ఉక్కు మనుషులై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి అన్నారు.మంగళవారం ట్యాంక్‌బండ్ పై సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చిత్రాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు.ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిజాం, భూస్వామ్య, పెత్తందారుల నిరంకుశత్వానికి వ్యతరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఈటీ నరసింహ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పాల్గొన్నారు.

నిమజ్జనానికి వాహనాలు ఇస్తాం

మెహిదీపట్నం: నాయక నిమజ్జనానికి వాహనాలను అందించడానికి పశ్చిమ మండలం(మెహిదీపట్నం) ఆర్టీవో కార్యాలయం అధికారులతో, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మంగళవారం సమావేశమయ్యారు. నిమజ్జన కోసం మండపాల నిర్వాహకులకు ఇబ్బందులు లేకుండా వాహనాలను సమకూరుస్తామని ఇన్‌చార్జి ఆర్టీవో అధికారి రవికుమార్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, సెప్టెంబర్ 10 : నల్లకుంట డివిజన్‌లోని చారీ లేన్, ఓల్డ్ నల్లకుంట ప్రాంతాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే చారీలేన్ చుట్టుపక్కల ప్రాంతాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే యుద్ధప్రాతిపదికన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ డా.హేమలత, మేనేజర్ భాస్కర్, జీహెచ్ ఎంసీ డీఈ ప్రశాంతి, ఏఈ మనిషా, ఎంటమాలజీ విభాగం ఏఈ అంబిక, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, బస్తీ నాయకులు మధుసూదన్‌యాదవ్, శేఖర్ రెడ్డి, లక్ష్మణ్, రోహిత్, పి.ఎన్.చారి, రవి రాజ్ పాల్గొన్నారు.

ఎక్కడా చెత్తాచెదారం కనిపించవద్దు

పారిశుధ్య కార్మికులకు పుష్‌కార్ట్ పరికరాలను అందజేస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

అంబర్‌పేట, సెప్టెంబర్ 10 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు చెత్తను సేకరించే పుష్ కార్ట్ పరికరాలను కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం కనిపించకుండా కార్మికులు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి, నాయకులు మిర్యాల శ్రీనివాస్, సూపర్‌వైజర్లు ఎన్.నరసింహ, ఆదిల్, ఇమామ్‌ఖాన్, ఆంజనేయులు, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు వచ్చిన ముంబై వాసి మృతి

కాచిగూడ,సెప్టెంబర్ 10: దవాఖానలో చికిత్స పొందుతూ ముంబైకి చెందిన వ్యక్తి మృతి చెందాడు.కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం ముంబైకి చెందిన నాగనాథ్ నాందేవ్‌పవర్(37)హైదరాబాద్‌ను చూడడానికి వచ్చి కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-1లో ఎంఎంటీఎస్ రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నాందేవ్‌పవర్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

మరో సంఘటనలో....కదులుతున్న రైలును ఎక్కబోయి ప్రమాదవశాత్తు కిందపడి ఆస్పత్రిలో ఓ వ్యక్తి చికిత్స పొందుతున్నాడు.కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళంకు చెందిన తేజేశ్వర్‌రావు (32)కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-1లో మహబూబ్‌నగర్-విశాఖపట్నం రైలు ఎక్కుతుండగ్గా కిందపడడంతో కుడి కాలు విరిగింది.రైల్వే పోలీసులు తేజేశ్వర్‌రావును చికిత్స నిమిత్తం కాచిగూడలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాచిగూడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గొప్ప వ్యక్తులకు ఆచార్య జీవియస్ దంపతుల పేరిట నెలకొల్పిన పురస్కారాలు అందించడం ఎంతో గొప్ప పరిణామమని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి రమణాచారి అన్నారు. ధృవం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో మంగళవారం ఆచార్య జీవియస్ సాహితీ పురస్కారాన్ని ప్రవచనకర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు, సుశీలాసుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించారు. -తెలుగు యూనివర్సిటీ

లంగర్‌హౌస్ బాలభక్త సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ తదితరులు

గోల్కొండ తారామతి బారాదరిలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో..

కార్వాన్ తాళ్లగడ్డ అన్నపూర్ణ ఆలయం సమీపంలో..

గుడిసెలను తొలగించాలి

సాలార్ బ్రిడ్జి సమీపంలో వెలిసిన గుడిసెలపై సమస్యను కలెక్టర్‌కు వివరిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే

మెహిదీపట్నం సెప్టెంబర్ 10: కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్‌లో ఉన్న హకీంపేట్ సాలార్ బ్రిడ్జి సమీపంలో వెలిసిన గుడిసెలను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కోరారు.ఈ మేరకు కలెక్టర్‌తో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ భేటి అయ్యారు. సాలార్ బ్రిడ్జి సమీపంలో ఉన్న గుడిసెల కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే సూచించారు. దీనికి స్పందించిన కలెక్టర్ తగిన చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.

గణేశ్ నవరాత్రులకు భారీ పోలీస్ బందోబస్తు

-కాచిగూడ డివిజన్ ఏసీపీ

కాచిగూడ,సెప్టెంబర్ 10: వినాయక నవరాత్రులను ప్రజలు, మండపాల నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కాచిగూడ డివిజన్ ఏసీపీ వి.రఘు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పీఎస్‌లో ఏసీపీ మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలకు డీజేలకు పరిమిషన్ లేదని హెచ్చరించారు. కాచిగూడ డివిజన్‌లోని కాచిగూడ(236),అంబర్‌పేట(435) పీఎస్ పరిధిలలో ఆన్‌లైన్‌లో 671 గణేశ్ విగ్రహాలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలకు ఇతర జిల్లాల నుంచి సీఐ, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 17 వరకు జరిగే గణేశ్ ఉత్సవాలకు పీస్ కమిటీ సభ్యులు,మండప నిర్వాహకులు, బస్తీ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. సమస్యలు తలెత్తితే 8712660506లో సంప్రదించాలన్నారు.

పారదర్శకంగా హైడ్రాను అమలు చేయాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దశరథరెడ్డి

రవీంద్రభారతి,సెప్టెంబర్10 :అక్రమార్కుల కబ్జాలపై పారదర్శకంగా ,నిష్పక్షికంగా అమలు చేయాలని అల్‌ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దశరథరామిరెడ్డి అన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరువులు,నాలాలపై అక్రమ కట్టడాలను కూల్చివేసి చెరువులు,కుంటలు,నాలాలను కాపాడాలని హైడ్రాను ఆయన కోరారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు కబ్జాల వల్ల ప్రజలకు ఎంతో నష్టం చేకూరుతుందన్నారు. ఆక్రమించి కట్టిన కట్టడాలను హైడ్రా కూల్చివేయాలని , ఇందుకు తమ పార్టీ స్వాగతిస్తుందన్నారు. రాజకీయ వత్తిళ్ళకు లొంగిపోయి హైడ్రాను ఎట్టి పరిస్థితుల్లో ఆపివేయవద్దని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

న్యాయమైన సమాజంపై వ్యాసరచన పోటీలు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: సమాజంలో నైతిక విలువలు క్షీణిస్తున్న తరుణంలో నైతిక విలువల ప్రచార ఉద్యమంలో భాగంగా నైతిక సమాజమే న్యాయమైన సమాజం అనే అంశంపై 18నుండి 30 ఏండ్లలోపు స్త్రీలకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు జమాతే ఇస్లామిహింద్ ఉమెన్‌వింగ్ ప్రతినిధి డాక్టర్ అస్రా ముహ్సినా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఆంగ్ల భాషలలో జరిగే ఈ పోటీలకు ఆసక్తిగల వారు 9515478080నెంబర్‌కు ఈ నెల 20లోగా వ్యాసాలను పంపించాలని కోరారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతులను అందజేస్తామని వెల్లడించారు.

టీఎంవీకి 34 కంప్యూటర్లు అందజేత

కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయంలో నూతనంగా పునరుద్ధరించబడిన ఐటీ డిపార్ట్‌మెంట్‌కి మంగళవారం డీబీఎస్ సింగపూర్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్,ఎన్‌జీవో ఆధ్వర్యంలో 34 హై ఎండ్ కంప్యూటర్‌లను విరాళంగా అందజేశారు. ఈ మేరకు వర్సిటీ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ ఎం విజ్జులతకు డీబీఎస్ టెక్ సీఈవో మనీష్ సెహగల్, యూ డబ్ల్యూ హెచ్ అధినేత సుమణిలు కంప్యూటర్‌లను అందజేశారు. - సుల్తాన్‌బజార్

అవంతి విద్యాసంస్థల్లో..ఉన్నత ప్రమాణాలు

- 33 ఏండ్ల నుంచి కొనసాగుతున్న విద్యా సంస్థలు
- అన్ని బ్రాంచీల్లో మెరుగైన విద్య, రవాణా సదుపాయం
- విశాలమైన ల్యాబ్స్, గ్రంథాలయాలు
- నిర్విరామంగా కొనసాగుతున్న కళాశాల ప్లేస్‌మెంట్స్

కాచిగూడ,సెప్టెంబర్ 10: తెలుగు రాష్ట్రాల్లో 1992లో స్థాపించిన అవంతి విద్యాసంస్థలు విద్యారంగంలో వివిధ కోర్సుల్లోని విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యనందిస్తూ, దిగ్విజయంగా ప్రగతి పథంలో పయనిస్తుందని అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. విద్యారంగంలో పోటీని దీటుగా ఎదుర్కొంటూ నగరంలోనే గాక దేశ, విదేశాల్లో సైతం ఉపాధి అవకాశాలను అందిస్తున్న అవంతి విద్యా సంస్థలు ఉత్తమ శ్రేణి విద్యా సంస్థలుగా నిలిచాయన్నారు. 33 ఏండ్లుగా అవంతి విద్యాసంస్థలు విజయపరంపరంగా కొనసాగుతుండడం గర్వకారణంగా ఉందన్నారు. డిగ్రీ,పీజీ,ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఫార్మసి, బీఫార్మసీ, పాలిటెక్నికల్ కోర్సులు (హైదరాబాద్, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో బ్రాంచీలు)లతో 16 విద్యాసంస్థల గ్రూప్‌గా అవంతి విద్యాసంస్థలు విస్తరించాయని చైర్మన్ పేర్కొన్నారు. జంటనగరాల్లో ఉన్న కాలేజీల్లో టాప్ 10లో అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఉత్తమ కళాశాలగా గుర్తింపు ఉందన్నారు. అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ అఫ్ బీఫార్మసీ, ఎం.ఫార్మసీ, ఫార్మ-డి(పీసీఐ)గుర్తింపు పొందిందన్నారు.

అవంతి కళాశాలలో విశాలమైన గదులలో పాఠాలు వింటున్న విద్యార్థులు

అవంతి విద్యా సంస్థల్లో అందిస్తున్న కోర్సులు

1. సివిల్ ఇంజినీరింగ్, 2. ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, 3. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్,4. మెకానికల్ ఇంజినీరింగ్- 5. అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్ తదితర కోర్సులు నిర్వహిస్తున్నారు.

ల్యాబ్

గ్రంథాలయంలో..

అవంతి కళాశాల ప్రత్యేకతలు

పందలాది అవంతి విద్యాసంస్థల విద్యార్థులు ఇన్ఫోసిస్, సీసీఎస్, కాగ్నిజెంట్,ఐజీఎంలతో పాటు పేరొందిన 550కి పైగా మల్టీనేషనల్ కంపెనీల ప్లేస్‌మెంట్స్‌లో అవంతి విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు చైర్మన్ పేర్కొన్నారు. అదేవిధంగా న్యాక్, ఎన్.బి.ఏ గుర్తింపుతో పాటు ఎన్ఎఎసీ ఎక్రిడేషన్ పొంది సరికొత్త ప్రమాణాలు నెలకొల్పిన విద్యాసంస్థగా అవంతి విద్యాసంస్థ వెలుగొందుతున్నది. నేషనల్ సిపోసియా వర్క్‌షాప్ ఇండస్ట్రియల్ విజిట్స్, గెస్ట్ లెక్చర్‌లు, ఎగ్జిబిషన్, స్పోర్ట్స్, ఎన్‌సీసీ మొదలగునవి అవంతి విద్యాసంస్థల్లో ప్రధాన బలం. అవంతి విద్యాసంస్థలో విద్యార్థులు చదవడానికి అత్యున్నత ప్రమాణాలు గల క్లాస్‌రూమ్స్ దానికి తోడు అత్యున్నత సాంకేతిక స్థాయిగల ల్యాబ్స్ ,విశాలమైన విజ్ఞాన గ్రంథాలయం, ట్రాన్స్‌పోర్టు సదుపాయం, 24గంటల ఇంటర్నెట్ సౌకర్యం, క్యాంపస్‌లో ప్లేస్‌మెంట్స్ నిర్వహించి మల్టీ నేషనల్ కంపెనీల్లో జాబ్ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. -ఎం.శ్రీనివాసరావు(అవంతి విద్యాసంస్థల చైర్మన్)

కాంగ్రెస్‌లో చేరిక : వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళ్‌హాట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ నేతృత్వంలో నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ రోహిన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్‌లు వారికి పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నరేష్‌సింగ్, వై నాగిరెడ్డి, శశిరాజ్‌సింగ్, అంగద్ సింగ్, ఇర్షాద్ హుస్సేన్, అనిల్‌కుమార్ తదితరులున్నారు. - అబిడ్స్

వినాయక నిమజ్జనాల కోసం ఏర్పాట్లు

వినాయక నిమజ్జనం కోసం జీహెచ్ఎంసీ సర్కిల్ -13 అధికారులు చేపట్టిన ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్ శశిరేఖ మంగళవారం పర్యవేక్షించారు.కార్వాన్ ఎస్‌బీఎ గార్డెన్ వద్ద ,పురాణాపూల్ వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లు చేశామని శశిరేఖ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఈఈ వెంకటశేషయ్య, ఏఎంఓహెచ్ డాక్టర్ ఇక్బాల్,విద్యుత్ డీఈ తదితరులు పాల్గొన్నారు.- మెహిదీపట్నం /కార్వాన్

డిగ్రీ విద్యార్థి అదృశ్యం

ప్రియాంక (ఫైల్)

కాచిగూడ,సెప్టెంబర్ 10: తండ్రి మందలించడంతో కూతురు అదృశ్యమైంది.కాచిగూడ ఎస్సై జి.సురేశ్ కుమార్ వివరాల ప్రకారం నింబోలి అడ్డా, ఎస్సీ హాస్టల్ ప్రాంతానికి చెందిన స్వామి కూతురు జి.ప్రియాంక(19)డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుంది.ఫోన్ మాట్లాడవద్దు అని తండ్రి మందలించినందుకు మనస్థాపంతో సోమవారం రాత్రి ఇంట్లోంచి వెళ్లి ఇప్పటికి తిరిగి రాకపోవడంతో కలత చెందిన తండ్రి స్వామి కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ పూర్వ ఉద్యోగుల సమ్మేళనం

ఉద్యోగుల సమష్టి కృషితోనే సంస్థ